# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## *2-యేసు పుట్టుక*

## (The Birth of Jesus)



సమర్పించినవారు

# (The Birth of Jesus)



# *2-యేసు పుట్టుక* (The Birth of Jesus)

*లూకా 2:1-4*

పొలములో తమ మందలను కాచుకొనుచున్న గొర్రెల కాపరులకు మొదటిగా యేసు జన్మదిన శుభవార్త అందినది. వారు పొలములో తమ మందలతో ఉండగా వారు ఆకాశములో గొప్ప ప్రకాశమానమైన వెలుగును చూచిరి మరియు ఆవెలుగులో ఒక దేవదూతను చూచినారు. వారు మిక్కిలి భయపడగా దేవదూత భయపడకుడి అని వారితో చెప్పెను.

అ దేవదూత దగ్గర కాపరులకొరకైన గొప్ప శుభవార్త ఉన్నది. ఇది కేవలము కాపరులుకు మాత్రమేకాదుగాని సమస్త ప్రజలకొరకు అనగా మనందరికొరకు మరియు చిన్నబిడ్డలకొరకు కూడా. బేత్లెహేములో వారికొరకు ఒక ప్రత్యేకమైన శిశువుగా రక్షకునిగా ప్రభువైన క్రీస్తు జన్మించినాడని దేవదూత కాపరులకు తెలియజెప్పెను. సమస్తమానవుల పాపములను ఈ శిశువు తొలగించగలడని తెలియజేసెను. దానికి ఆనవాలుగా అ శిశువు పొత్తిగుడ్డలతో చుట్టబడి యొక తొట్టిలో పండుకొని యుండుట మీరు చూచెదరని వారితో చెప్పెను. (తొట్టి అనగా పశువులు మేత మేయుటకు చెక్కతో తయారుచేయబడిన ఒక పెట్టెలాంటిది.)

ఆతరువాత వెంటనే ఆకాశములో గొప్ప దేవదూతల సమూహము కనబడి, పరలోకములో ఉన్న దేవునికి స్తుతులు పాడినారు. తదుపరి కాపరులు వెళ్ళి యేసేపును, మరియను మరియు యేసుబాలుని చూచిరి. వారు యేసుబాలుని ఆరాధించి వెళ్ళి అనేకులకు తాము విన్నవాటిని కన్నవాటిని ప్రకటించిరి.

ప్రార్ధన

ప్రభువా, నీ కుమారుడైన యేసు పుట్టుక ద్వారా మమ్ములనందరిని అనందింపజేసినందులకు నీకు వందనములు. మారక్షకునిగా ఆయనను ప్రేమించుచున్నాము మరియు ఆయన గురించి మేము అందరికి తెలియజెప్పుటకు సహాయము దయచేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

లూకా 2:10-11

"అయితే ఆ దూత-భయపడకుడి, ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు."

# పశువులపాకలోని జంతువులు



యేసు పశువుల తొట్టెలో జన్మించాడు. పశువులు నివసించు పశువులపాకలో పశువుల తొట్టి ఒక భాగము. పశువుల పాకలో నివసించు కొన్ని బైబిల్ జీవులేవనగా గుఱ్ఱాలు, గాడిదలు, గొఱ్ఱెలు, ఆవులు, కోళ్ళు మరియు ఎలుకలు. ఇటువంటి పశువులశాలలో జన్మించుట అనునది ఆయనయొక్క వినయవిధేయతలను చూపించుచున్నది.

# కీర్తనలు 146:1-6

1 యెహోవాను స్తుతించండి! నా ప్రాణమా!
యెహోవాను స్తుతించు!
2 నా జీవిత కాలమంతా నేను యెహోవాను స్తుతి
స్తాను. నా జీవిత కాలమంతా నేను ఆయనకు
స్తుతులు పాడుతాను.
3 సహాయం కోసం మీ నాయకుల మీద ఆధార
పడవద్దు. మనుష్యులు నిన్ను రక్షించలేరు గనుక
మనుష్యులను నమ్ముకోవద్దు.
4 మనుష్యులు చనిపోయి, పాతిపెట్టబడుతారు.
అప్పుడు నీకు సహాయం చేసేందుకు వారు వేసిన
పథకాలన్నీ పోయినట్టే.
5 సహాయం కోసం దేవుణ్ణి అడిగేవారు చాలా సంతో
షంగా ఉంటారు. ఆ మనుష్యులు వారి దేవుడైన
యెహోవా మీద ఆధారపడతారు.
6 భూమిని, ఆకాశాన్ని యెహోవా చేశాడు. సము
ద్రాన్నీ, అందులో ఉన్న సమస్తాన్నీ యెహోవా
చేశాడు. యెహోవా వాటిని శాశ్వతంగా కాపాడు
తాడు.

Translated by CLCI Bible College Nidubrolu